# సత్యమేవజయితే



— మహర్షి.

(భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి "చిన్నకథ" జగత్ప్రసిద్ధం. అది అన్ని భాషల వారికీ చిన్నకథే. ఆ చిన్న కథలో ఎన్నో ఎన్నెన్నో భావార్థాలు, గూడార్థాలు నిక్షిప్తమై ఉంటాయి. వాటిని ఆస్వాదించి ఆనందించి, ఆచరించండి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్యోపన్యాసాల నుండి స్వీకరించి రచించిన ఆర్. సీతాలక్ష్మి గారి చిన్నకథ ఆధారముతో — మహర్షి).

ఒకానొక ఊరిలో ఓ యువకుడు దొంగతనమును జీవనోపాధిగా చేసుకొని జీవిస్తున్నాడు. కాలక్షేపము కొరకు జూదము అలవాటు చేసుకొన్నాడు.

ఒకసారి ఆ ఊరికి ఓ సాధువు వచ్చాడు. ఆయనను ఆ ప్రజలు ప్రేమగా ఆదరించారు. ప్రతి దినము సాయంత్రము ఆ మహనీయుడు ఊరి ప్రజలకు ఆధ్యాత్మిక విషయముల గురించి చెబుతున్నాడు. "మోక్షము అందుకొనుటే మానవ జన్మ లక్ష్యము. అందుకు మొదట సద్గుణములు, సత్ప్రవర్తన అలవర్చుకొనవలెను" అని అందరికీ అర్థమయ్యేలా వివరించి చెబుతున్నాడు.

ఒకనాడు అందరితో పాటు ఆ దొంగ కూడా ఆ మహనీయుని ప్రసంగము వినటానికి కూర్చున్నాడు. అంతా శ్రద్ధగా విన్నాడు. ప్రసంగం పూర్తయి పోయి అందరూ వెళ్ళిపోయారు. ఆ దొంగ ఆ సాధువు పాదములపై పడి "స్వామీ! నన్ను మీ శిష్యునిగా చేసుకోండి" అని ప్రార్థించాడు. అప్పుడా మహనీయుడు "నాయనా! నీ నిత్యకృత్యము లేమిటి?" అని ప్రశ్నించాడు. "స్వామి! పగలంతా జూదము ఆడుతూ, రాత్రులు దొంగతనము" అని చెప్పాడు దొంగ. ఛీ... ఛీ... ఇటువంటి వానిని ఏ విధముగా నేను శిష్యునిగా చేసుకుంటాను? వీటిని నువ్వు వదిలి వెయ్యాలి! అన్నారు. "స్వామీ! నేను దొంగతనము వీడటానికి వీలుపడదు. ఎందుకంటే అది నా వృత్తి. మరి నా కుటుంబాన్ని పోషించాలి కదా! ఇంక జూదము నా కాలక్షేపము. దానిని వదిలేస్తే పగలంతా నేను ఎలా గడపాలి?" అని అడిగాడు. ఈ దొంగ వున్నదివున్నట్లు చెబుతున్నాడు అనుకున్నాడు సాధువు. కానీ, ఏమీ మాట్లాడలేదు. దొంగ ఆయన పాదాలు విడువక "స్వామీ! నాకు మీరు ఎట్లయినను జ్ఞానబోధ చెయ్యాలి" అని వేడుకున్నాడు. అందుకా మహనీయుడు "సరే! నీవు నీకున్న దుర్గుణములలో ఒకటి ఒదిలేస్తే నిన్ను శిష్యునిగా స్వీకరిస్తాను" అన్నారు.

"స్వామీ! ఈ క్షణము నుండి నేను అసత్యము ఆడను" అన్నాడు దొంగ.

"మంచిది. ఆ ఒక్క నియమమును పాటించు" అని ఆశీర్వదించాడా మహనీయుడు.

కొంతకాలమైన తరువాత, ఆ దొంగ రాజభవనంలో దొంగతనం చేయ సంకల్పించి, ఒక రాత్రి రాజభవనంలోని పై అంతస్తు చేరాడు. అప్పుడక్కడ రాజుగారు నిద్రపట్టక గాలికోసం అటు ఇటు పచార్లు చేస్తున్నారు. దొంగ అడుగుల చప్పుడు విని "ఎవరక్కడ?" అన్నాడు. దొంగ రాజు దగ్గరకు వచ్చి "నేను దొంగను" అన్నాడు. రాజు ఆశ్చర్యపడ్డాడు. కానీ, ఏమాత్రం బయట పడక అతని భుజంమీద చేయివేసి నేను దొంగనే. నాకు రాజసౌధం మొత్తం తెలుసు. ఇద్దరం కలిసి దొంగతనం చేద్దాం" అన్నాడు.

"అయితే ఓ షరతు, ఇద్దరం కలిసి చేస్తున్నాం కాబట్టి చెరిసగం తీసుకుందాం" అన్నాడు దొంగ.

"అయితే సరి. ఆ రెండోగదిలో నిధులు వున్నాయి. వెళ్ళి దోచుకునిరా" అన్నారు రాజు. లోపల ప్రవేశించిన దొంగను ఓ పెట్టెలో అతి విలువైన మూడు వజ్రాలు ఆకర్షించాయి. వాటిని వెంటనే చేతిలోనికి తీసుకున్నాడు... వెంటనే బయట కాపలా వున్న తనకిచ్చిన వాగ్దానం గుర్తుకొచ్చి మూడు వజ్రాలు చెరిసగం పంచుకోవడం కష్టమనుకుని ఒకదాన్ని పెట్టెలోనే వుంచి రెంటిని చేతిలో వుంచుకుని బయటకొచ్చాడు. "ఇవిగో రెండు వజ్రములు. నీకొకటి నాకొకటి. ఇంకొక వజ్రమును పెట్టెలోనే వుంచేశాను. అది రాజుగారికి వుంటుంది" అని బయలుదేరాడు. రాజుగారు దొంగ చిరునామా అడిగారు. దొంగ సందేహించి మహానుభావుడు చెప్పిన మాటలు గుర్తుకొచ్చి తన ఇంటి వివరాలు చెప్పి బయట పడ్డాడు.

మరునాడు రాజసౌధంలో దొంగతనం జరిగిందని అందరికీ తెలిసిపోయింది. రాజు మాత్రం ఏమీ తెలియనట్లు సర్వాలంకారములతో కొలువులో ప్రవేశించారు. దొంగతనము గురించి మంత్రి గారిని ప్రశ్నించారు. మంత్రి తను విన్నవి కన్నవి చెప్పాడు. "మీరు ఖజానాలో ఏ వస్తువులు పోయాయో విచారించి చెప్పండి అన్నారు రాజు. మంత్రి ఖజానాలో ప్రవేశించి అంతా పరిశీలించాడు. ఎక్కడి వక్కడే వున్నాయి..ఒక పెట్టెలో మాత్రం తెరిచి అందులో ఒక వజ్రం మిలమిల మెరుస్తున్నది. దానిని తీసి తన దుస్తులలో దాచుకుని రాజుగారి వద్దకు వచ్చి.

"మహారాజా! దొంగతనం చాల విచిత్రంగా ఉన్నది. అన్ని ఎక్కడివక్కడే వున్నాయి. కానీ, వజ్రాల పెట్టెలో వజ్రాలు మాత్రం లేవు" అన్నాడు. రాజుగారు మంత్రి చేసిన కుట్ర కనిపెట్టారు. ఏమీ తెలియని వానివలే భటులను పిలిచి

దొంగ ఇంటి వివరాలు తెలిసి తీసుకుని రావలసిం దిగా ఆజ్ఞాపించాడు.

రాజభటులు దొంగను పట్టుకొచ్చారు. రాజు గారికి దొంగపోల్చుకోలేకపోయాడు.

రాజుగారు దొంగను నీవు నిన్నరాత్రి ఖజానా నుండి ఏమి దొంగతనం చేశావు?'' అని ప్రశ్నిం చారు. దొంగ అసత్యమాటకూడదు కదా అను కుని ''మహారాజా! నిన్న రాత్రి ఇద్దరం కలసి దొంగతనానికి వచ్చాం. కానీ దొంగతనం నేనే చేశాను. ఆ పెట్టెలో మూడు వజ్రాలు వున్నాయి. మూడింటిని ఇద్దరం పంచుకోవడం కష్టమని అందులో రెంటిని మాత్రమే తీశాను. ఒకటి మరొక దొంగకిచ్చాను. నేను ఒకటి తీసు కున్నాను'' చెప్పాడు దొంగ. ''వెంటనే మంత్రి ఇతను చెప్పేదంతా అబద్ధం. దొంగ ఎక్కడైనా నిజం చెబుతాడా?'' అని అరిచాడు. రాజభటు లను పిలిచి మంత్రిగారి దుస్తులను సోదాచేయవల సిందిగా ఆజ్ఞాపించాడు. వారట్లు సోదాచేయగా ఒక వజ్రం దొరికింది. మంత్రి అవమానంతో తలవంచుకున్నాడు. అప్పుడు రాజుగారు మంత్రి చేసిన దొంగతనమును దొంగ అయినప్పటికి నిర్భయముగా సత్యమునే పలికిన దొంగ గురించి సభికులకు వివరించారు.

దొంగ యొక్క సత్యవ్రతమును ప్రశంసించి అతనిని తన మంత్రిగా నియమించారు. దొంగ యొక్క జీవన విధానమే మారిపోయింది. ఇక దొంగతనము చేయువలసిన అవసరమే లేక పోయింది. అతనికి తన ప్రవర్తనను అభివృద్ధిచేసు కొనటానికి అవకాశము దొరికింది.

అందుకే ప్రతి ఒక్కరు సత్యవ్రతము ఆచ రిస్తే జీవితంలో ఎంతో మేలు జరుగుతుందని బాబా చెబుతుంటారు.

# అయోమయం-మయోఅయం

## దిగులు చెందకూ...!

చిన్నప్పుడు మాకు జాగ్రఫీ చెప్పటానికి గుత్తా వీర రాఘవులు గారని ఓ టీచరుండే వారు. ఆయనమాకుపాఠాలన్నీ పాటల్లో చెప్తుండేవారు.

''నార్వే ఫర్ మాచెస్-
స్విస్ ఫర్ వాచెస్''

ఇలా సాగుతుండేవి ఆనాటి పాఠాలు. ఇది 1945-1946నాటి మాట. గొడుగులా అందంగా వుండే ఆల్ఫ్స్ పర్వతాలు, అక్కడ తయారయ్యే అందమైన వాచీల గురించి ఆయన వివరించి చెప్తుంటె మేము కలలుకంటుండేవాళ్ళం.

మొన్న మొన్నటిదాకా అవే ఊహాలో కాల్లో తిరుగాడుతూండేవాళ్ళం. కానీ ఇటీవల స్విజ్జర్లాండ్ పేరు అక్కడి బ్యాంకుల్లోని రహస్య ఖాతాలకు మారు పేరుగా వినబడసాగింది. ఈ ఖాతాలు ఎవరి పేరను వున్నాయో వారిపేర్లు బైటవారికి తెలియకపోతే మానె- ఆ బ్యాంకు అధికార్లకే తెలియదంటె అతిశయోక్తికాదు. ఆ అకౌంటు నంబర్లు గట్రా అన్ని రహస్య నంబర్లతో వ్యవహరింపబడుతుంటాయి.

నిన్న మొన్న జరిగిన స్కామ్ కుంభకోణంలో లోదా అలాంటి మరే కుంభకోణంలో అయినా మీకు పెద్దవాటా ఉన్నదా? జైల్లో పుట్టినరోజున పండుగని స్వీట్లు పంచి పెట్టగల కాకలు తీరిన నేరస్థులా ? పోనీ ఏదైనా భోఫోర్స్ లాంటి ఆయుధాల వ్యాపారాల్లో సంపాదించిన దాంతో ఒక దేశాన్ని కొనగలరా! అంతాదాక ఎందుకండి – మీ పేరు పన్నులు ఎగవేసిన ఆక్రమార్జన ఘరానా పెద్దల లిస్టులో మీ పేరు చివరగానైనా వుందా? ఇందులో ఏదైనా సరై... మీ రొట్టి విరిగి నేతిలో పడ్డట్లె సుమండి. ఎందుకంటె మీకే అంతుబట్టని మీ అక్రమ ఆర్జనంతా ఈ స్విస్ బ్యాంకులో




టీచర్: ''దొంగలు పడ్డాక ఆర్నెళ్ళకు కుక్కలు మొరగడం అంటే ఏమిట్రా?''
విద్యార్థి: ''పాఠం చెప్పిన ఆర్నెళ్ళకు పరీక్షలు నిర్వహించడం.''
— యం. లక్ష్మీనారాయణ.

ఉన్నట్లే. ఉన్నట్లే ఏమిటిలెండి ఉండే వుంటుంది. దీన్ని ''బి ఫార్మ్'' ఖాతా అంటారు. ఈ అకౌంట్‌లలో జమ చేయటా నికి అనేక అడ్డ ( దొంగ) దారులున్నాయి. ఆ దారులు ఆ ఖాతాదారులకు మాత్రమే తెలుస్తుంది. అదంతా కోడ్‌లు, కంప్యూటర్లు– మళ్ళి ఇవ్వన్ని చొక్కా బట్టనలోను, చేతి వాచి సెకండర్ హాండ్ కదలికల కిందనో ఉంటాయి (ట). సర్లెండి అవన్ని మనకెందుకులెండి. అవి ఆయా ఖాతాదార్ల అవసలు. వీటన్నింటిని రహస్యంగా వుంచేందుకు ఆ దేశం చట్టాలు గట్టి భద్రతల్ని ఏర్పాటు చేశానుకోండి.

అయితే ''అతి సర్వత్ర వర్జయేత్'' అన్నదశకు చేరుకోవటంతో– అమెరికా మొదలైన దేశాలు వత్తిడి తేవటంతో, అక్కడి ఫెడరల్ బ్యాంకింగ్ కమీషన్ బ్యాంకింగ్ చట్టాన్ని మార్చటంతో ఈ ''రహస్య'' మార్గానికి గండిపడింది. ఇప్పుడంతా బట్టబయలే.

అయినా సదరు ఖాతాదార్లు ఆందోళన చెందనక్కర్లేదు. హాంకాంగ్, మరికొన్ని దేశాలు మీకు సేవలందించటానికి క్యూలో నిలబడున్నాయి. అసలు ఇప్పటికే అక్కడ ఈ రహస్య ఖాతాలను పరిరక్షించే చట్టాలు తమ చట్రాలతో భద్రతల్ని కల్పిస్తూనే ఉన్నాయి.

ఇప్పుడు ఆలోచించాల్సింది– ఆఖాతాలు, ఖాతాదారుల గురించి కాదు. ఆ ఖాతాల్లోకి ఈ అమిత ధనం జమ అయ్యే మార్గాల గురించి. ఈ మార్గాలు తెలుసుకుని వాటిని మూసివేస్తే డబ్బు దేశం విడి చిపోకవచ్చు. దేశంలోనే నల్లధనం మునుగు కిందైనా ఉంట్లేనే ఎప్పటికైనా దేశాని కుపయోగపడకపోదా ! ఇప్పటికే దేశంలో లక్ష కోట్ల నల్లధనం ఉందని అంచనా. అయితే యేం... అధికస్య అధికం ఫలం కదా

ఈ అక్రమ సంపాదన బైటకు పంపే మార్గంలో మంత్రులు లాంటి బడా సార్వాడే లు తమ తమ నెలవుల్ని పోగొట్టు కొంటారేమో...

మీరు...

–భమిడిపాటి కృష్ణమూర్తి.